

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

బుధవారం 09- 04 - 2025

4 పేజీలు



# 9,10 తేదీల్లో ముంబయిలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన

- ముంబయి పోవై లేక్ లో 8-10 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హెూటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో పాల్గొననున్న మంత్రి దుర్గేష్
- ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అవకాశాలు వివరించి ఇన్వెస్టర్లను ఆహ్వానించనున్న మంత్రి దుర్గేష్
- ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసా కల్పించనున్న మంత్రి దుర్గేష్
- మంత్రి దుర్గేష్ తో పాటు పర్యటనలో పాల్గొననున్న పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట



విజయవాడ ఏప్రిల్ 8 మనం బ్యూరో ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ఏప్రిల్ 9,10 తేదీల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముంబయిలో పర్యటించనున్నారు. ముంబయి పోవై లేక్ లో 8-10వ తేదీ వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హెూటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో మంత్రి దుర్గేష్ పాల్గొననున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అవకాశాలు వివరించి ఇన్వెస్టర్లను రాష్ట్రానికి ఆహ్వానించనున్నారు. ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసా కల్పించనున్నారు. పర్యాటక రంగంలో భారీగా ఉపాధి అవకాశాల కల్పన,రూ.25,000 కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా పనిచేస్తోన్న మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ.1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టారు. 8 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. మంత్రి దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ముంబయి పర్యటనకు వెళ్లనున్నారు. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ కాన్ఫరెన్స్ కు వెళ్తున్న బృందం అక్కడికి హాజరయ్యే దేశ, విదేశాల్లోని ప్రఖ్యాత హెూటల్స్ గ్రూప్స్ తో ఏపీ నూతన పర్యాటక పాలసీ, పర్యాటక రంగానికి పరిశ్రమహెూదా తదితర వివరాలు వెల్లడించి పెట్టుబడులను ఆకర్షించనుంది. వర్క్ షాప్ తో పాటు పదుల సంఖ్యలో వివిధ హెూటల్స్ ప్రతినిధులతో భేటీ కానుంది. కూటమి ప్రభుత్వం కొత్త పర్యాటక విధానం ప్రకటించాక ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో హెూటల్స్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తిని కనబరిచాయి. ఈ క్రమంలో రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలో 50,000 గదుల ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి ఇదొక మంచి వేదిక కానుంది.

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నా

ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను





జగ్గయ్యపేట ఏప్రిల్ 8మనం న్యూస్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుడు పవనోవిచ్ మార్క్ శంకర్ అగ్నిప్రమాదంలో గాయపడటం తనను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సింగపూరులోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్ కళ్యాణ్ కుమారుడు పవనోవిచ్ మార్క్ శంకర్ గాయపడటం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సామినేని అన్నారు. మార్క్ శంకర్ అతి త్వరగా కోలుకోవాలని క్షేమంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు సామినేని ఉదయభాను తెలిపారు.

# కందుకూరి పురస్కారాల ఎంపికకు కమిటీ ఏర్పాటు



నాటక, సినీ రచయిత బుర్రా సాయిమాధవ్ ఛైర్మన్ గా 11 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

రాష్ట్రస్థాయిలో 3 కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారాలు, ఒక్కో జిల్లాకు 5 చొప్పున మొత్తం 26 జిల్లాల్లో 130 జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలు ప్రదానం

రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతలకు రూ. లక్ష, జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలకు రూ.10,000 అందజేత

నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

అమరావతి ఏప్రిల్ 8 మనం బ్యూరో ఏప్రిల్ 16వ తేదీన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకొని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలుగు నాటక రంగ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కందుకూరి పురస్కారాల ఎంపికకు నాటక, సినీ రచయిత, పరిషత్ నిర్వాహకులు డా.బుర్రా సాయిమాధవ్ అధ్యక్షతన 11 మంది సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తూ ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వివరాలు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో 3 కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారాలు, ఒక్కో జిల్లాకు 5 చొప్పున మొత్తం 26 జిల్లాల్లో 130 జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలు అందించనున్నామన్నారు. ఈ క్రమంలో ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేసేందుకు కమిటీ పనిచేస్తుందన్నారు. కమిటీలో సభ్యులుగా నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు, రచయిత, దర్శకులు,కళాకారులు డా. పాటిబండ్ల ఆనందరావు,సాంఘిక, నాటక కళాకారులు చిక్కాల బాలాజీ, దర్శకులు, రచయిత, కళాకారులు కెకెఎల్ స్వామి,దర్శకులు, కళాకారులు పి బాలాజీ నాయక్, దర్శకులు, రచయిత, కళాకారులు దాసరి చలపతి రావు(గంగోత్రి సాయి), లలిత కళా సమితి అధ్యక్షురాలు,అడ్వకేట్ జి. పద్మజ, నాటక పరిషత్ నిర్వాహకులు, పరిషత్ సమాఖ్య అధ్యక్షులు బుద్ధాల వెంకటరామారావు, మెంబర్ కన్వీనర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు.కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఏప్రిల్ 7వ తేదీలోగా ఎఫ్ డీసీ కార్యాలయానికి పంపించిన దరఖాస్తులను కమిటీ పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తుందన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ. 10,000 నగదును ఏప్రిల్ 16వ తేదీన అందించనున్నామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా వివరించారు.

# జొన్నాడ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి




కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం ఏప్రిల్ 8, మనం ప్రతినిధి ఇటీవల నిలిచిపోయిన జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తే దారులను ఆదేశించారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా అధికా రులు గుత్తేదారులతో సమావేశం నిర్వహించి రిటైనింగ్ వాల్ , గడర్లు సర్వీస్ రోడ్లు అప్రోచ్ రోడ్లు మడికి, చొప్పెల్ల చెముడు లంక వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణం పై సమీక్షించారు. అదేవిధం గా పాసర్లపూడి - మామి డి కుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులపై సమీ క్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ త్వరిత గతిన మట్టితో నింపుతూ పటిష్ట పరచాలని వీటికి సమాంతరంగా గడర్లు కాస్టింగ్, అప్రోచ్ సర్వీస్ రోడ్లు నిర్మాణాలను చేపడుతూ ఒప్పందం మేరకు సెప్టెంబర్ నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు రహదారుల భద్రత మరి యు ప్రమాదాల నివారణ కొరకు మడికి చొప్పెల్ల, చెముడు లంక గ్రామాల వద్ద జాతీయ రహదారి కి అనుబంధంగా సర్వీస్ రోడ్లను నిర్మించి స్థానిక ప్రజానీక%శీ% రాకపోకలకు మార్గం సుగమం చేయాల న్నారు. ఎంతోకాలంగా నిలిచిపోయిన పాసర పూడి- మామిడి కుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ ప నులు భూసేకరణ జరిగి నంత మేరకు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమ స్యలు త్వరలో పరిష్కరిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిషా %శీ% తి, డిఆర్ఓ రాజకుమారి ఆర్డీవో కే మాధవి, జాతీయ రహదారులు అథారిటీ ఆఫ్ ఇండియా పథక సంచాలకులు సురేంద్ర నాథ్ ,జాతీయ రహదారులు 216 సహా య ఇంజనీర్ వెంకట రమణ, సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తే దారుడు రామకృష్ణ, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఏసు బాబు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవం గా వాడపల్లి శ్రీవారి కళ్యాణం

కనుల పండుగగా స్వామి వారి రథోత్సవం.

భక్తులతో కిక్కిరిసిన మాడవీధులు.





ఆత్రేయపురం ఏప్రిల్ 08 మనం న్యూస్. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీర్థ కళ్యాణ మహెూత్సవంలో భాగంగా రెండవ రోజు మంగళవారం ఏకాదశి పర్వదినం కావడంతో యాత్రికులు స్వామివారి ఆలయానికి క్యూ కట్టారు. ఉదయాన్నె స్వామివారికి మేలుకొలుపు, ప్రధాన హెూమములు, నిత్య బలిహారణ,అర్చక నిర్వహించారు. మధ్యాహ్నం ఎదురుకోలోత్సవం అనంతరం స్వామివారి రథోత్సవం జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారు రథంపై ఆలయ మాడవీధులలో విహరించారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం అంతా నిండిపోయింది. రాత్రి 7 గంటలకు స్వామివారి కళ్యాణం సందర్భంగా ఆలయం నుండి భాజా బజంత్రీలు, సన్నాయి మేళాలు, పలు సాంస్కృతి కార్యక్రమాల నడుమ స్వామివారిని ఆలయం నుండి శ్రీనివాస ప్రాంగణంలో ఉన్న కల్యాణ మండపానికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో స్వామివారి కళ్యాణం అత్యంత వైభవపేతంగా అర్చకులు నిర్వహించారు. రాష్ట్రం నుండే కాకుండా ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో స్వామి వారి భక్తులు తరలివచ్చారు . 20వేల మంది కళ్యానాన్ని వీక్షించేలా అధికారులు ఏర్పాటు చేశారు. స్వామి వారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పాద ప్రక్షాళన, వస్త్ర సమర్పణ,గోదానం, మధు ప్రాశన, లగ్నాష్టకములు, సుముహూర్తం, కన్యాదానం, మాంగళ్య ధారణ,యజ్ఞోపవీత ధారణ, తలంబ్రాలు, బ్రహ్మ ముడి, మాలా పరివర్తనం, మహదశీర్వచనం, నీరాజన మంత్ర పుష్పములు, అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్ దంపతులు నియోజవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరా, జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్. దేవాదాయ శాఖ ఆర్ జె సి దంపతులు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

## రోప్ స్కిప్పింగ్ లో ప్రతిభ కనబరచిన డి.యన్.ఆర్ కళాశాల విద్యార్థులు



భీమవరం ఏప్రిల్ 07 మనం న్యూస్ :స్దానిక డి.యన్.ఆర్ కళాశాలలో ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ అంతర్ కళాశాలల రోప్ స్కిప్పింగ్ పురుషుల మరియు మహిళల పోటీలు నిర్వహించగా డి.యన్.ఆర్ కళాశాల పురుషుల విభాగంలోను, కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాల రాజమండ్రి మహిళల విభాగంలో ఛాంఫియన్ షిఫ్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిదిగా కళాశాల అసోసియేషన్ అసిస్టెంట్ సెక్రటరీ ఆర్.రామకృష్ణంరాజు పాల్గొని బహుమతి ప్రదానోత్సవం చేసారు. ఈ పోటీలకు పర్యవేక్షకులుగా నన్నయ్య యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సత్యనారాయణ, సెలక్షన్ కమీటీ మెంబర్స్ గా డేవిడ్ నన్నయ్యయూనివర్సిటీ, జి.పి.సి శేఖర్ రాజు, యమ్.చిన్నారావులు వ్యవహరించారు.ఈ పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.బి.వి నరసింహరాజు వివరములు తెలుపూతూ ఈపోటలతో పాటు 2024-25 నన్నయ్య యూనివర్శిటీ పురుషుల మరియు మహిళల టీంలు కూడా ఇక్కడ ఎంపిక చేయడం జరిగిందని, ఇక్కడ ఎంపిక అయిన టీంలు ఈ నెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకూ పిండ్ వారా, రాజస్దాన్ లో జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటాయని తెలిపారు. అదే విదంగా పురుషుల టీంకు 5 గురు డియన్ ఆర్ విద్యార్దులు ఎంపిక కాబడ్డారని తెలిపారు. ఎంపికైన విద్యార్దులను కళాశాల అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.వి.నరసింహరాజు, కార్యదర్శి మరియు కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), ఉపాధ్యక్షులు జి.పాండు రంగరాజులు అభినందించారు.

## కొత్త పట్టిసీమ సర్పంచ్ విజయ దుర్గ ఆధ్వర్యంలో చలి వేంధ్ర ములు ప్రారంభం..



పోలవరం ఏప్రిల్ 8 (మనం న్యూస్): పోలవరం మండలం కొత్త పట్టిసీమ పంచాయతీలో మంగళవారం సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభించారు. స్థానిక ఆంజనేయస్వామి గుడి, కనకదుర్గమ్మ ఆలయం, గూటాల పంపిణీ స్కీమ్ వద్ద ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి తెలిపారు. మండుతున్న ఎండల దృష్ట్యా, దాహార్తులకు దాహం తీర్చడానికి ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. వ్యవసాయకూలీలు,బాటసారులు, ఉపాధి కూలీలకు ఈ వేసవిలో దాహార్తిని తీర్చే చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడనున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు మైగాపుల దుర్గాప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు వలవల వరలక్ష్మి, ఉప సర్పంచ్ రంభ శ్రీనివాస్,వలవల బాలాజీ, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోకవరంలో ప్రభుత్వ ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ఏప్రిల్ 8:మనం న్యూస్. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మిన ధాన్యానికి 48 గంటల్లో రైతుకు సొమ్ము జమ అవుతుందని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినటువంటి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో భాగంగా మంగళవారంనాడు గోకవరం రైతు భరోసా కేంద్రం వద్ద రిబ్బన్ కట్ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పౌర సరఫరా శాఖ ద్వారా రైతులు ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోవచ్చని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం రైతుకి నగదు 48 గంటల్లో జమ అవుతుందని ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగించు కోవాలని తద్వారా దళారీల పెత్తనానికి అడ్డుకట్ట పడుతుందన్నారు. సాగులో ఉన్నటువంటి రబీ ధాన్యాన్ని రైతు స్వేచ్ఛగా అమ్ముకోవచ్చు అన్నారు. పండించినటువంటి ముతక ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. రైతులకు సబ్సిడీ ద్వారా యంత్ర సామాగ్రి ప్రభుత్వం అందిస్తుందని దీనిని ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా సేకరించిన ధాన్యం లోడుతో కూడిన వాహనాలను ఎమ్మెల్యే నెహ్రూ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయ అధికారులు ,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు జగ్గయ్యపేటలో ప్రజా దర్బార్


### ప్రజా దర్బారులో వినతులను స్వీకరించనున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

### పట్టణంలోని సమస్యలను అర్జీ రూపంలో తెలియజేయాలని కోరిన చైర్మన్ రాఘవేంద్ర





జగ్గయ్యపేట మార్చి 8 మనం న్యూస్ :బుధవారం జగ్గయ్యపేట పట్టణంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నామని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులుశ్రీరాం రాజగోపాల్ పాల్గొని వినతులను స్వీకరిస్తారని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా. చంద్రబాబు నాయుడు ఆదేశముల మేరకు జగ్గయ్యపేట శాసన సభ్యులుశ్రీరాం. రాజగోపాల్ జగ్గయ్యపేట పట్టణ పరిధిలో గల 31 వార్డులకు సంబందించి బుధవారం ఉదయం గం. 09:30 ల నుండి సాయంత్రం గం. 04:00 ల వరకు పట్టణంలోని ఆర్టీసీబస్టాండ్ ప్రక్కన గల ఉక్కు కళా వేధిక నందు "ప్రజాదర్భార్" నిర్వహించనున్నారు. కావున సదరు ప్రజాదర్భార్ నందు పట్టణ ప్రజలకు వివిధ ప్రభుత్వ డిపార్ట్మెంట్ ల నుండి పరిష్కారం కావలసిన సమస్యలకు సంబందించిన అర్జీలను జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం. రాజగోపాల్ గారు మరియు జగ్గయ్యపేట పురపాలక సంఘ చైర్ పర్సన్ రంగాపురం. రాఘవేంద్ర వార్లు స్వీకరించెదరు. కావున సదరు కార్యక్రమమునకు పట్టణంలోని 31 లలో ఈ ఏమైనా సమస్యలు ఉంటే అర్జీలను అందించాలని చైర్మన్ రాఘవేంద్ర కోరారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మున్సిపల్ ,రెవెన్యూ, తదితర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు.

## నూతన శ్రేణి డిజైనర్ ఫినిష్‌లతో సౌందర్యాన్ని పునర్నిర్వచించిన బిర్లా ఓపస్ పెయింట్స్



గాంధీనగర్ ఏప్రిల్ 8 మనం న్యూస్: ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్, భారతదేశంలో ప్రీమియం ఇంటీరియర్ డిజైనింగ్‌ను మార్చే రెండు ప్రత్యేకమైన, భవిష్యత్తుకు అనుగుణమైన కొత్త, వినూత్నమైన డిజైనర్ ఫినిష్ శ్రేణిని విడుదల చేసింది. లగ్జరీని పునర్నిర్వచించేలా రూపొందించిన ఈ నూతన శ్రేణి, తమ ఫ్రాంచైజీ స్టోర్‌లతో పాటు కంపెనీ యాజమాన్యంలోని కంపెనీ నిర్వహించే ఎక్స్‌పీరియన్స్ స్టోర్స్- బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియోలను ప్రారంభించడం ద్వారా బ్రాండ్ తన రిటైల్ పాదముద్రను విస్తరించుకుంటోంది. ఇది వినియోగదారులు డిజైనర్ ఫినిష్ శ్రేణిని ప్రత్యక్షంగా చూసి తెలుసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ అద్భుతమైన శ్రేణిలో డ్రీమ్ కలెక్షన్, టైమ్‌లెస్ కలెక్షన్ అనే రెండు కలెక్షన్లను బిర్లా ఓపస్ పెయింట్స్ పరిచయం చేస్తోంది.

## సామ్‌సంగ్ నుంచి బెస్పోక్ ఏఐ జెట్ అల్ట్రా కార్డ్‌లెస్ స్టిక్ వాక్యూమ్ క్లీనర్



గాంధీనగర్ ఏప్రిల్ 8 మనం న్యూస్: భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, ఈ నెలలో జరిగిన 'వెల్‌కమ్ టు బెస్పోక్ ఏఐ గ్లోబల్ ఈవెంట్'లో ఆవిష్కరించబడిన, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన కార్డ్‌లెస్ స్టిక్ వాక్యూమ్ క్లీనర్ ను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. మెరుగుపరచబడిన ఏఐ క్లీనింగ్ మోడ్ 2.0, అధునాతన హెపా వడపోత వ్యవస్థను కలిగి ఉన్న ఈ తాజా ఆవిష్కరణ, స్మార్ట్ హోమ్ క్లీనింగ్ ఉపకరణాలలో సామ్‌సంగ్ నాయకత్వంపై నిర్మించబడింది.

## వైభవంగా సాగుతున్నశ్రీ మహాలక్ష్మి అమ్మవారి





- వెండి దేవాలయ పున ప్రతిష్టలి మహొత్సవాలు
- రెండోరోజు పంచామృత అభిషేకాలు, జలాభిషేకం, ప్రతిష్టించనున్న మూర్తుల గ్రామోత్సవం
- భారీగా పాల్గొన్న భక్తజనులు

జగ్గయ్యపేట ఏప్రిల్ 8 మనం న్యూస్ పట్టణంలోని అద్దాల బజార్లో వేంచేసి ఉన్న శ్రీ మహా లక్ష్మి అమ్మ వారి వెండి దేవాలయం పున ప్రతిష్ట మహొత్సవాల్లో మంగళవారం రెండవ రోజుప్రతిష్ఠించనున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి మూలవిరాట్, ఉత్సవమూర్తులు, గణపతి, శ్రీ సాయినాథ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు, జలాభిషేకం నిర్వహించారు.తొలుత గణపతి పూజ, పుణ్యాహ వచ నం, గోపూజ, ప్రభూతబలి, మూల మంత్ర అనుష్టానాలు అనంతరం పంచామృత అభిషేకాలు, జలాభిషేకం నిర్వహించారు. ప్రతిష్టించనున్న విగ్రహాల తోగ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి గ్రామోత్సవంలో జల బిందెల తో వారు పోసి అమ్మవారికి, ఇతర దేవత మూర్తులకు స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం వద్ద యాగశాలలో వాస్తు హెూమం నిర్వహించారు. దేవస్థానం వైదిక సలహాదారులు భరద్వాజ శర్మ దేవస్థానం, ట్రస్ట్ చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు, సెక్రటరీ కొండూరి నాగేశ్వరరావు, నిర్మాణ కమిటీ చైర్మన్ సూరె రాముల ప్రత్యక్ష పర్యవేక్షణ లో యాజ్ఞికులు జొన్నాబట్ల కిషోర్ శర్మ, ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారా యణ శర్మ బృందం ఆధ్వర్యంలో కార్యక్ర మాలు దేవస్థానం అర్చకులు పరాంకుశం రామకృష్ణమాచార్యులు నిర్వహించారు.

### నేడే పునః ప్రతిష్ఠలి/భారీ అన్న సమారాధన

బుధవారం ఉదయం గం.8- 59 ని.లకు తాత్వికులు బలుసు పాడు శ్రీ గురుధాం వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ, వసంతలక్ష్మి దంపతుల సువర్ణ హస్తాలతో యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమం జరగ నుంది. అనంతరం హెూమాల పూర్ణాహుతి భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు దేవస్థానం కమిటీ తెలిపింది. యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## సమస్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ కు దేశం నేత సంక వెంకట్రావు వినతిపత్రం




జగ్గయ్యపేట ఏప్రిల్ 8 మనం న్యూస్ జగ్గయ్యపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య అలానే పట్టణానికి పరిసర గ్రామాల నుంచి రాకపోకలకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో కలుగుతున్న ఇబ్బందులతో వ్యాపార వాణిజ్య పరంగా జగ్గయ్యపేట వెనుకబడిపోతోందని సమస్యలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ వ్యాపారులు సంక వెంకట్రావు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కు వినతి పత్రాన్ని అందించారు. వారు ఎమ్మెల్యే రాజగోపాల్ కు అందించిన వినతిపత్రంలోగౌరవనీయులైన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) కు నమస్కరించి సంకా వెంకట్రావ్ చేయు విన్నపం....

1.మన జగ్గయ్యపేట పట్టణం లో ప్రధాన వీధుల్లో రోడ్డు కి ఇరువైపులా ఆక్రమణ లు జరగటం వలన ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం కలుగుచున్నది, దీనివలన ప్రజలకు బాగా అసౌకర్యం గా పరిణమించినది......

2.మన జగ్గయ్యపేట పట్టణం నుండి తెలంగాణా లోని ఏటి పట్టే ప్రాంతాలకు గతంలో ప్రతీ రోజు ఏపీఎస్ఆర్టీసీ బస్సు సర్వీస్ లు ఉండేవి,.. రాష్ట్ర విభజన అనంతరం ఆర్టీసీవారు ఆ సర్వీస్ లు నిలుపుదల చేసినారు,.. తెలంగాణ యేటిపట్టే గ్రామాలకు జగ్గయ్యపేట నియోజకవర్గం వారికి సత్సంబందాలు, వియ్యాలు, వ్యాపార సంభందాలు ఉండి నిత్యం ప్రయాణకుల తో ఆ సర్వీస్ లు నడుస్తుండేవి,... వాటిని జగ్గయ్యపేట డిపో రద్దు చేసిన తర్వాత ఆ రూట్ లోని ప్రయాణికులు అద్దె వాహనాలు మాట్లాడుకొని వెళ్లే దుస్థితి.. మరియు ఆ ప్రాంత ప్రజలు కేవలం రవాణా సౌకర్యం లేక కోదాడ, హుజూరనగర్ లకు వెళ్ళటం వలన కోదాడ అతి కొద్ది కాలంలో నే అన్ని వ్యాపార రంగాలలో విశేషమైన అభివృద్ధి సాధించటం మీకూ విధితమే కదా,... ఈ ప్రభావం మన జగ్గయ్యపేట వ్యాపారస్తులు(చిల్లర దుకాణం, బంగారం దుకాణం, బట్టల షాపు, రియల్ ఎస్టేట్ )సరి ఐన వ్యాపారం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.. కావున మీరు పై విషయాలు పరిశీలించి వీటిని పరిష్కరించి మన జగ్గయ్యపేట ప్రజలకు, వ్యాపారస్తులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వినతి పత్రాన్ని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం కు కూడా అందజేస్తున్నట్లు సంక వెంకట్రావు తెలిపారు.

## ప్రపంచంలో భారత్ అగ్ర స్థానంలో



కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్



విజయవాడ, ఏప్రిల్ 8 (మనం ప్రతినిధి ) ప్రాంతీయ పాస్‌పోర్ట్ నూతన కార్యాలయం ద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వ్యాఖ్యానించారు. కాంప్లెక్స్ కేసులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. విజయవాడలోనే పాస్‌పోర్ట్ ప్రింటింగ్ కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. రీజనల్ పాస్ పోర్ట్ కేంద్రం నుంచి ప్రజలు మరిన్నిసేవలు పొందాలని సూచించారు. రోజుకు వెయ్యి స్లాట్లు ఇచ్చేలా ఆధునీకరణ చేశామని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు.ఇటీవల యువత అవసరాలను దృష్టిలో ఉంచుకుని చాలా సేవలు అందుబాటులోకి తెచ్చామని కేంద్ర మంత్రి అన్నారు. ఉద్యోగ, వ్యాపారం పరంగా చాలా అవకాశాలు వచ్చాయని అన్నారు .దేశంలోనే చాలా రాష్ట్రాల్లో అనేక అవకాశాలు ఉన్నాయని వివరించారు. హార్డ్‌వర్క్ చేసే వారికి ఎప్పుడూ అవకాశాలు లభిస్తాయన్నారు. కరోనా సమయంలో మనమే అందరికీ అండగా నిలిచామని చెప్పారు. మోదీ సారథ్యంలో ఏపీ ఎకనామిక్ గ్రోత్ పెరిగిందని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. మోదీ నాయకత్వాన్ని, ఆయన పని తీరును ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయని చెప్పారు. మోదీ ముందు చూపు, సంస్కరణల అమలు కారణంగా భారత్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. 2047 వికసిత్ భారత్‌లో భాగంగా ప్రపంచంలో మన దేశం అగ్ర స్థానంలో ఉంటుందని ఉద్ఘాటించారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నారని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం తాము ఎప్పుడూ పనిచేస్తూ ఉంటామని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ పేర్కొన్నారు.

### విజయవాడ నుంచే అన్ని రకాల పాస్ పోర్ట్ సేవలు

### ఎమ్మెల్యే సుజనా చౌదరి

రాష్ట్ర విభజన తర్వాత కీలకమైన ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం విజయవాడలో ప్రారంభించడం సంతోషంగా ఉందని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. బందర్ రోడ్ లోని స్టాలిన్ సెంట్రల్ మాల్ లో మంగళవారం ప్రారంభించిన ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ప్రారంభోత్సవంలో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, బొండా ఉమా మహేశ్వరరావు లతో కలిసిసుజనా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ సుష్మా స్వరాజ్ మంత్రిగా ఉన్నప్పటి నుంచి ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం విజయవాడ రావడానికి తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పుడు అమరావతి రాజధానిగా అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. యువత విదేశాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని విద్యార్థులు, యువత ఇబ్బందులు పడకుండా మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.విశాఖపట్నం వరకు వెళ్లకుండా విజయవాడ నుంచే అన్ని రకాల సేవలు పొందవచ్చని స్పష్టం చేశారు. మొబైల్ యాప్ ద్వారా సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు .కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన ప్రణాళికలు సిద్ధంగా అన్ని రకాల సేవలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు .అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంపై అందరూ అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచించారు.రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ శివ హర్ష ను ఎమ్మెల్యే సుజనా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు,బోండా ఉమామహేశ్వరరావు, రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ ఆఫీసర్ శివ హర్ష,ఎం ఇ ఎ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కె జె శ్రీనివాస, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతిన రాము జన్మదిన వేడుకలు



విజయవాడ ఏప్రిల్ 8 (మనం ప్రతినిధి )సీనియర్ రాజకీయనేత, దేవినేని నెహ్రూ అనుచరుడు, వంగవీటి మోహన్ రంగా అభిమాని, వన్ టౌన్ రంగా అనే పేరుతో పిలవబడే వ్యక్తి, సూటిగా మాట్లాడే వ్యక్తి, 52వ డివిజన్ నాయకులు, పోతిన రాము 55వ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా బ్రాహ్మణ వీధి మాజీ శాసనసభ్యులు మరుపిల్ల చిట్టి గారి స్వగృహం నందు ప్రముఖ వ్యాపారవేత్తలు మరుపిల్ల ఎల్లాజీ, పొట్నూరి సునీల్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు పోతిన వెంకట మహేష్, పోతిన బేసికంతేశ్వరుడు, మరుపిల్ల తిరుమలేష్ , తంగెళ్ల రామచంద్ర రావు , పాల్గొని కేక్ కటింగ్ చేయిస్తూ శాలువాతో సత్కరిస్తూ శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి స్వామి వెండి పటంతో శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన అభిమానులు భారీగా పాల్గొని ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు విశిష్ట అతిథులుగా రాంపిల్ల వాసు, గ్రంధి బుజ్జి, కొరగంజి మురళి,పీసా పాణి, విశ్వనాథ రవి, సాడి అశోక్ రెడ్డి, పోతిన రామారావు, మరుపిల్ల సత్యంబాబు,సీలం సత్యబాబు,అడపా ప్రతాప్, నాగోతి గురు, గురుమహంతు మహేష్, ముదిలి ప్రసన్న, పొట్నూరి శివ, మహాదేవ శ్రీనివాసరావు, తాతపూడి చందు,తమ్మిన నాగరాజు ,తమ్మిన విజయ్,పోతిన అనిల్, బంక శేఖర్, సత్యాల కృష్ణ, బైపిల్ల రమేష్, మరుపిల్ల ప్రసాద్, గర్రె ప్రసాద్, అడ్డూరి దినేష్ , అప్పల వెంకటేశ్వరరావు, దర్శి కిషోర్, పోతిన సూర్య ప్రకాష్ , పీతల నాగు, బంక తేజ, నక్క సుబ్బారావు, కనుమర్లపూడి చక్రవర్తి, గర్రె చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

మనం

బుధవారం 09 - 04 - 2025

## చంద్రన్న వజ్రోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ ఏప్రిల్ 8 (మనం ప్రతినిధి ) ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్యమండలి పిఎంకెఎంఫైన్ ఆర్ట్స్ , సంయుక్త ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సమాయత్తమయ్యారు. ఈనెల 16 నుంచి 20 వ తేదీ వరకు గాంధీనగర్ లోని కందుకూరి కళ్యాణ మండపంలో నిర్వహించడానికి ఏర్పాట్లుచేస్తున్నామని ఈ పిఎంకెఎం ఫైన్ ఆర్ట్స్ అధ్యక్షులు పసుపులేటి వెంకటరమణ తెలిపారు . తమ బృందంతో తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సుజనా చౌదరిని కలిసి చంద్రన్న వజ్రోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. సాంస్కృతిక , నృత్య, జానపద, కూచిపూడి, భరతనాట్యం, తదితర కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను అంద చేస్తామని సినీ దర్శకులు వెంకటరమణ పసుపులేటి తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు డా అశోక్ కొప్పుల కళా రత్న అవార్డు గ్రహీత దామోదర గణపతి. శౌంఠి ఈశ్వరి పాల్గొన్నారు.

## కానుమోలు లో మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన సబ్ రిజిస్ట్రార్ జైరాజ్







హనుమాన్ జంక్షన్: ఏప్రిల్ 8. మనం న్యూస్రోజురోజుకు పెరుగుతున్న ఎండవేడిమి ప్రజల దాహార్తిని తీర్చేందుకు సత్య సాయి సేవాసమితి చలివేద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందించదగ్గ విషయమని కానుమోలు సబ్ రిజిస్ట్రార్ డి. జైరాజ్ అన్నారు. మంగళవారం బాపులపాడు మండలం కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద హనుమాన్ జంక్షన్ సత్య సాయి సేవాసమితి ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని సబ్ రిజిస్ట్రార్ జైరాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అందరికీ మంచినీరు అందించారు. ఈ కార్యక్రమంలో కానుమోలు జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మజ, సత్య సాయి సేవా సమితి కన్వీనర్ బెక్క%శీ% వేంకటేశ్వరరావు, కె. సుకుమార్, ఎన్.కృష్ణ, జి. భార్గవ్,ఎన్.వేణు,మహిళా కో ఆర్డినేటర్ గొర్రెల భవానీ, కె.మాధవీ,బి.శ్రీలక్ష్మి, సిహెచ్ లక్ష్మీ, బి.సాయి యశస్విని, వడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళం పాండే. బకించంద్ర చటర్జీ. శంకరంబాడి సుందరాచారి వర్ధంతి వేడుకలు.



పాలకొల్లు, ఏప్రిల్ 8,మనం ప్రతినిధి :పాలకొల్లు పట్టణ పరిధిలో గల జి వి ఎస్ వి ఆర్ యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మంగళం పాండే. బకించంద్ర చటర్జీ. శంకరంబాడి సుందరాచారి వర్ధంతి వేడుకలు నిర్వహించినాము. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదట స్వతంత్ర సమరయోధుడు మంగళం పాండే అని. భారత స్వతంత్ర సంగ్రామంలో వందేమాతర గీతం ప్రముఖ పాత్ర వహించిందనీ దీనినే రచించిన బకించంద్ర చటర్జీ కి. అలాగే ఆంధ్ర రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లెపూదండ రచించిన శంకరంబాడి సుందర చారి గారికి విద్యార్థునీ విద్యార్థులు పువ్వులతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని వి చంద్రకళ పాల్గొన్నారు.

## పాలకొల్లులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు వేడుకలు



పాలకొల్లు, ఏప్రిల్ 8,మనం ప్రతినిధి :ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా పాలకొల్లులో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు అల్లు అర్జున్ యువత కుర్మా శ్రీను, కుర్మా వాసు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం రాజీవ్ నగర్ లో ఉన్న రామానుజుల రచేల్ శాస్త్రి చిల్డ్రన్స్ హెూమ్ ట్రస్ట్ ఆశ్రమంలో 40 మంది చిన్నారుల మధ్య బర్తడే కేక్ ని కట్ చేసి వారందరికీ ఫ్రూట్స్ బిస్కెట్స్ మరియు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అనంతరం పెనుమదం బైపాస్ రోడ్ లో ఉన్న ఆపద్బంధు బ్లడ్ బ్యాంక్ నందు అల్లు అర్జున్ అభిమానులు 12 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగేశ్వర రావు జనసేన పట్టణ అధ్యక్షుడు శిడగం సురేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకొల్లు బిడ్డగా చలనచిత్ర చరిత్రలో తనకంటూ ప్రత్యేక.గుర్తింపు సంపాదించుకుని అంచలంచెలుగా ఎదుగుతూ జాతీయ ఉత్తమ నటుడు అవార్డు సాధించి పాలకొల్లు కీర్తి పతాకాన్ని మరొక స్థాయికి తీసుకువెళ్లి తొలి జాతి ఉత్తమ నటుడు అవార్డు పొందిన వ్యక్తిగా సరికొత్త రికార్డు నెలకొల్పారన్నారు. పాలకొల్లులో అల్లు అర్జున్ అభిమానులు చిన్నారులకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడమే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ప్రాణాల కాపాడేటువంటి రక్తదానాన్ని నిర్వహించడం అభినందనీయమని మరిన్ని సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొని అల్లు అర్జున్ గారికి ఆయన అభిమానులుగా మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 25 సార్లు ప్లేట్లెట్లను దానం చేసిన కె అర్జున్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, మురళి, సాయి, అభిరామ్, వంశీ,సతీష్, సురేంద్ర, మద్దు వాసు, విన్నకోట గోపి,హర్ష, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ శంకర్కు ఆరోగ్యం కోలుకోవాలని ఏ మ్మెల్యే అంజిబాబు పూజలు



భీమవరం, ఏప్రిల్ 8,మనం బ్యూరో :శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్కు ప్రమాదం కావడంతో భీమవరం జనసేన నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జనసేన నాయకులు పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు పూజా కార్యక్రమాలను చేపట్టారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యం కుదుటపడాలంటూ ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు ఉపసంహరించాలని సి. పి. ఎం డిమాండ్



పాలకొల్లు, ఏప్రిల్ 8,మనం ప్రతినిధి :పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు ఉపసంహరించాలని సి. పి. ఎం మండల కన్వీనర్ జవ్వాది శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. మంగళవారం స్థానిక గాంధీ బొమ్మలు సెంటర్ నందు ధర్నా నిర్వహించినారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్యాస్ ధర పెంపు తో వినియోగదారులపై భారం వేసిందన్నారు. మార్కెట్లో నిత్యావసర సరుకులు ధరలు పెరిగి కొనుగోలు శక్తి సన్నగిల్లుతుంటే ఇది మరింత భారం వేయడమేనన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగు దాలతో నిత్యావసరాల ధరలు పెరుగు తయాన్నారు. ఈ పెంపుదల తో ప్రజలపై బండ వేయడం లాంటిదన్నారు. ప్రభుత్వం తక్షణమే పునరాలోచన చేసి పెంపును ఉపసంహరించాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమం లో చల్లా సోమేశ్వరరావు, వై. అజయ్ కుమార్, పురుషోత్తం, సానబోయిన దామోదర్, చింతపల్లి నాగరాజు, అసూరి బాబీ, పితాని రామకృష్ణ, చింతా భాస్కరరావు, బండి శ్రీను,, మేడే శ్రీను, కసిరెడ్డి వెంకట్రావు, అసూరి మావూరి తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించాలి

### తహసీల్దార్ సునిల్ కుమార్



కాట్రేనికోన ఏప్రిల్ 8 మనం న్యూస్ ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన పేదలకు అందించే రేషన్ సరుకులు పంపిణీలో రేషన్ వాహన దారుల సమయపాలన పాటించాలని కాట్రేనికోన తహసిల్దార్ పి సునీల్ కుమార్ అన్నారు.నిరుపేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ బియ్యం అందిస్తోందని,సమయ పాలన పాటించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు,లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా సరుకులను పంపిణీ ప్రక్రియ చేపట్టాలని తహసిల్దార్ తెలిపారు.కాట్రేనికోన మండల పరిధిలోని టి సావరం వద్ద రేషన్ బండిని ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలనుచేశామన్నారు,గ్రామీణ ప్రాంతాలలో వరి కోతలను దృష్టిలో పెట్టుకుని ఉదయం 6 గంటలకే సరఫరా ప్రారంభించే విధంగా చూడాలని అయన తెలిపారు

## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



కాట్రేనికోన ఏప్రిల్ 8 మనం న్యూస్ పల్లంకుర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు వేదమంత్రాలు సాక్షిగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన,భజనలు ఏర్పాటు చేశారు, మంగళంవారం స్వామి వారిని వివిధ గ్రామాల చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు, ఆలయానికి పచ్చని తోరణాలతో విద్యుత్ కాంతులతో అలంకరణ చేశారు

## వినాయకునికి వెండి పళ్లెం అందజేత



కాట్రేనికోన ఏప్రిల్ 8 మనం న్యూస్ అయినవిల్లి మండల పరిధిలోని అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి కాట్రేనికోన గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి గ్రంది శ్రీకృష్ణ సుశాంత్ వారి కుటుంబ సభ్యులు మంగళవారం శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి కొని, స్వామి వారికి 511 గ్రాముల వెండి పళ్లెం బహూకరించినారు.వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించినారు దాత కుటుంబ సభ్యులను ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ రాజు, ఆలయ సిబ్బంది అభినందించారు

## నేడు, రేపు రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు జిల్లా లో పర్యటన

అమలాపురం, ఏప్రిల్ 08, మనం ప్రతినిధి రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జె కృష్ణ కిరణ్ ఈ నెల 9,10 వ తేదీలలో( బుధవారం, గురువారం )డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించి క్షేత్రస్థాయిలో జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 అమలు తీరును పరిశీలిస్తారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, మిడ్ డే మిల్ అమలు జరుగుతున్న పాఠశాలలు, రేషన్ దుకాణాలు, బీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ హాస్టళ్ళ ను పరిశీలిస్తారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం అమలు తీరుపై వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేపు బుధవారం ఉదయం 9.30 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ కు ఆయన రానున్నారు.

## జూనియర్ ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం



తాళ్లపూడి, 8 మార్చి (మనం న్యూస్ )మండలం లోని వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ గరగ శ్రీనివాస్ పేర్కొన్నారు. 2025-26 విద్య సంవత్సరం లో ఇంటర్ తరగతులు ప్రారంభించిన నేపథ్యం లో పదవ తరగతి పరీక్షలు వ్రాసి ఇంటర్ లో చేరాలనుకునే వారందరూ పరీక్షా ఫలితాలు తో సంబంధం లేకుండా ఇంటర్ లో చేరే అవకాశం కల్పిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎం.పి.సి., బై.పి.సి, ఎచ్.ఈ.సి, సి.ఈ.సి గ్రూప్ లో తో పాటు ఈ ఏడాది ఎం.బై.పి.సి కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు మీడియం లు ఉన్నాయని, సైన్స్ గ్రూప్ లు 2409 రూ.లు, ఆర్ట్స్ గ్రూప్ లు 1419 రూ.లు చొప్పున ఫీజ్ చెల్లించాలని పేర్కొన్నారు. అడ్మిషన్లు పొందిన వారందరికి టెక్స్ట్ బుక్స్, స్టడీ మెటీరియల్, నోట్ బుక్స్, లాబ్ రికార్డ్స్, బ్యాగ్, కళాశాలలో ప్రభుత్వం నుండి అందిస్తామని తెలిపారు. ఇంటర్ లో చేరే దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు.

## రైతు శ్రేయస్సే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం





తాళ్లపూడి, 8 మార్చి (మనం న్యూస్ )రైతే దేశానికి వెన్నుముక అని నమ్మి ఎన్డీయే ప్రభుత్వం రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తోందని కొవ్వూరు ఎమ్మెల్య ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామం లో రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోళ్ళకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భం లో ముప్పిడి మాట్లాడుతూ, రైతు పండించిన పంట కు ఎప్పటికప్పుడు గిట్టుబాటు ధర కల్పించి, కొన్న ధాన్యానికి కేవలం గంటల్లోనే డబ్బులు రైతు అకౌంట్ కి జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతును పూర్తి గా నిర్లక్ష్యం చేసిందని, ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక సబ్సిడీ పై యంత్ర పరికరాలు సరఫరా చేస్తోందని, పుంతరోడ్లు 3 కోట్ల రూపాయలతో పుంత రోడ్లు వేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ.డి.ఏ చంద్ర శేఖర్ , మండల ఇన్చార్జి తాహాశీల్దార్ భారతి, ఏ.ఓ రుచిత, నాయకులు నామన పరమేశ్వరరావు, మద్దిపాటి ప్రకాశం, సర్పంచ్ రాజేశ్వరి, ఉప సర్పంచ్ రామారావు, కోడి శంకరం, చెరుకూరి వెంకట్రావు, జనసేన మండల అధ్యక్షులు గంట శివరామ కృష్ణ, తదితరులు

## అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార ఉత్సవాలు

తాళ్లపూడి, 8 మార్చి (మనం న్యూస్)ఐ.సి.డి.ఎస్ పరిధి లో నిర్వహించే అంగన్వాడీ కేంద్రాలలో 8 నుండి పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సెక్టార్ సూపర్ వైజర్లు భవాని, భాగ్య కుమారీలు తెలిపారు. దీని లో భాగంగా మండలం లోని రెండు సెక్టార్లలో గల అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు, పిల్లల తల్లులకు గర్భిణీలకు ప్రభుత్వం అందించే పౌష్ఠికహారం గురించి వివరిస్తూనే, ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 12 వ తేది న అమలాపురం లో జాబ్ మేళా



అమలాపురం ఏప్రిల్ 8: మనం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభి వృద్ధి సంస్థ సౌజన్యంతో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు జాబ్ మేళా ను ప్రారంభి స్తారు. సుమారు 12 కంపెనీలకు చెందిన మానవ వనరుల రిసోర్స్ పర్సన్స్ ద్వారా నిరుద్యో గులకు అర్హత ధ్రువప త్రాలు పరిశీలన అనంత రం ముఖాముఖి ఇంట ర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల నిర్వహణకై అభ్యర్థులను ఎంపిక చేస్తారని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డి.హరి శేషు తెలిపారు కావున నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడే విధంగా జీవనోపాదులు పొందాలని ఆకాంక్షించా రు. మంగళవారం జాబ్ మేళా గోడపత్రికను మరియు మాండేటరీ రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్ పత్రికను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమం లో వికాస జిల్లా మేనే జర్ గోల్ల రమేష్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## 12 వ తేది న అమలాపురం లో జాబ్ మేళా




అమలాపురం ఏప్రిల్ 8: మనం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభి వృద్ధి సంస్థ సౌజన్యంతో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు జాబ్ మేళా ను ప్రారంభి స్తారు. సుమారు 12 కంపెనీలకు చెందిన మానవ వనరుల రిసోర్స్ పర్సన్స్ ద్వారా నిరుద్యో గులకు అర్హత ధ్రువప త్రాలు పరిశీలన అనంత రం ముఖాముఖి ఇంట ర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల నిర్వహణకై అభ్యర్థులను ఎంపిక చేస్తారని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డి.హరి శేషు తెలిపారు కావున నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడే విధంగా జీవనోపాదులు పొందాలని ఆకాంక్షించా రు. మంగళవారం జాబ్ మేళా గోడపత్రికను మరియు మాండేటరీ రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్ పత్రికను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమం లో వికాస జిల్లా మేనే జర్ గోల్ల రమేష్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## ఇంజినీర్ల ఆద్వర్యంలో ఆహ్లాదంగా 2 కే 25



అమలాపురం ఏప్రిల్ 8 మనం ప్రతినిధి అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విభాగం ఆధ్వర్యంలో డ్రీమ్ 2కే 25 జిల్లా స్థాయి క్రీడా ఉత్సవాలు ఆహ్లాదంగా జరిగాయి. అమలాపురం లోని బాబు జగ్గజీవన్ రావు కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ కార్యక్రామనికి జిల్లా పంచాయతీ రాజ్ అధికారి పి.కృష్ణా రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాము, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి హెచ్ ఎన్ వి కృష్ణ రెడ్డి, డ్రెయిన్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం .వి .వి . కిషోర్, పంచాయత్ రాజ్ ప్రాజెక్ట్స్ డీ.ఈ.ఈ. అన్యం రాంబాబు, పంచాయత్ రాజ్ అమలాపురం సబ్ డివిజన్ డీ.ఈ.ఈ. పి.ఎస్ రాజ్ కుమార్, పి.గన్నవరం పంచాయితీ రాజ్ డి.ఇ.ఇ వి.చంద్రశేఖర్, కొత్తపేట పంచాయితీ రాజ్ డీ.ఈ.ఈ. ఏ వి సూర్యనారాయణ, ముమ్మిడివరం పంచాయితీ రాజ్ డి.ఇ.ఇ. పి.వి శ్రీనివాసరావు మరియు పంచాయితీ రాజ్ ఏఈ లు, జిల్లాలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమక్షంలో ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడలలో విజేతలు మరియు రన్నర్లకు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతులు మీదుగా బహుమతుల ప్రదానం చేసారు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు క్రింద స్థాయిలో పడుతున్నా సమస్యలను తెలియజేసారు అలాగే ప్రభుత్వం తలపెట్టిన గ్రామ సచివాలయాల హేతుబద్ధీకరణలో భాగంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లకు కేటా యించే విధంగా ప్రభుత్వానికి నివేదించవలసిందిగా అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమములో ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాలె సురేష్, ప్రధాన కార్యదర్శి శాలెం రాజ్, మిగత అసోసియేషన్ సభ్యులు మరియు సుమారు 300 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ మరణాలను లేకుండా చేయవచ్చు

### : వైద్య అధికారిని డాక్టర్ డి సుప్రజ.




పోడూరు ఏప్రియల్ 8 మనం న్యూస్ : ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 వ తేదీన నిర్వహించే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో భాగముగా పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు వైద్యాధికారి, సిబ్బంది మరియు ప్రజలతో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో వైద్యాధికారిణి డా. డి. సుప్రజ మాట్లాడుతూ "ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు" అనే అంశం పై మాట్లాడారు. ఈ అంశం పై మాట్లాడుతూ గర్భాధారణ సమయం లో అధిక నాణ్యత కలిగిన సంరక్షణ, తల్లి మరియు శిశువులకు ప్రసవానంతర సంరక్షణ యొక్క ప్రాముఖ్యత ను వివరిస్తూ తద్వారా తల్లి బిడ్డ మరణాలను లేకుండా చేయవచ్చని, దానికి అనుగుణంగా అందరూ పని చేయాలని తెలిపారు.

## తిల్లపూడి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం..



పాలకొల్లు, ఏప్రిల్ 8,మనం ప్రతి నిధి :పాలకొల్లు మండలం తిల్ల పూడి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కూటమి నాయకులు ప్రారంభించారు. గ్రామంలో విద్యుత్తు లో వోల్టేజీ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు అనుభవిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదు. దీంతో ఎన్నికలకు ముందు మంత్రి రామనాయుడు దృష్టికి తీసుకువెళ్లగా రాబోయేది మన ప్రభుత్వమేనని, సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఓటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే సమస్య పరిష్కారం జరిగేలా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. దీంతో కొత్తగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలోటీడీపీ నేత కోడి విజయభాస్కర్, విద్యుత్ శాఖ ఏడిఈ రామకృష్ణ, ఏ ఈ ఎల్ శ్రీనివాస్, నాయకులు ఇంటి శ్రీరాముడు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, బోడపాటి కాశీ విశ్వనాథం, నీలం తాతాజీ, దిడ్ల ఎన్ రామాంజనేయులు,సర్పంచ్ నడపన శ్రీనివాస్, నడపన నరసింహస్వామి, బొబ్బనపల్లి రంగారావు, బల్ల శ్రీనివాసు, నడపన రామాంజనేయులు, మామిడి చెట్టి లిలేంద్ర, బొబ్బనపల్లి నాగరాజు, నడపన మధుసూదన్ రావు,, అంగర చిన్న,గోపాలకృష్ణ, అందే కోటి వీరభద్రం, వడ్డే గని, రాయి ప్రసాద్, కోటిపల్లి చిన్నబాబు, కొక్కిరిమెట్ట చిన్న నాగేశ్వరరావు తదితరు నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ కవిగా డా.బాలచందర్ కు ప్రశంసలు.






పెనుగొండ ఏప్రియల్ 8 మనం న్యూస్ : ఐ యస్ ఓ గుర్తింపు పొందిన సాహిత్య సంస్థ తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రాత్రి గూగుల్ మీట్ ద్వారా జరిగిన అంతర్జాల అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పెనుగొండకు చెందిన ప్రముఖ కవి రచయిత ఆంధ్రోపన్యాసకులు ఆస్కా చైర్మన్ డా.బాలచందర్ పాల్గొని ఉత్తమ విజేతగా నిలిచారు సంస్థ ఇచ్చిన నవమి కవనోత్సవం అంశానికి రామాయణం లోక కల్యాణం శీర్షికతో రచించిన వచన కవిత వీక్షకుల మన్ననలందుకొంది సమీక్షలు కిలపర్తి దాలినాయుడు విశ్లేషిస్తూ.. కవిత ఆద్యంతమూ రమణీయంగా సాగిందని రామాయణ కథను మంచి పద బంధాలతో కళ్ళకు కట్టినట్లు వివరించారని ప్రశంసించారు ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ కట్టమూరి చంద్రశేఖరమ్ అవధాని బాలచందర్ రచన పదజాలం నడక చదివే తీరు హృద్యంగా ఉందని అభినందించారు కవిత ఈ విధంగా సాగింది

వాల్మీకి విరచితం రామాయణం
సీతారాముల కల్యాణం కడు రమణీయం
పదునాలుగేళ్ళు అరణ్యవాసం
వానర యూధముతో సహవాసం
సుగ్రీవునితో చెలిమి దాశరథికి బలిమి
సీతాపహరణం రామ రావణుల రణం
రావణ సంహారం విజయ విహారం
శ్రీరామ పట్టాభిషేకం కనుల పండువగా
తిలకించింది లోకం
పౌరుడి ఆవేశం రాముడి ఆదేశం సీత అగ్ని
ప్రవేశం
నెలకొల్పాడు రామరాజ్యం
అట కరువుకాటకాలు పూజ్యం
అది శ్రీరామచంద్రునికే సాధ్యం
అర్పిస్తున్నారు ప్రజలు సదా నైవేద్యం
మన్మథాకారం మదికి ప్రాకారం
అభీష్టం సాకారం చూపాడు మమకారం
నేర్పాడు సంస్కారం భక్తులకు పురస్కారం

సరయూనది ప్రవేశం అవతారం సమాప్తం అంటూ ముగిసింది కవిత..సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పక్కి రవిశేఖర సత్యనారాయణమూర్తి మోటూరి నారాయణరావు న్యాయ నిర్ణేత గౌరవరాజు సతీష్ కుమార్ గౌరవ సలహాదారు గంటా మనోహర రెడ్డి విశ్లేషకులు మీసాల చిన గౌరినాయుడు శ్రీమతి నవనీత రవీందర్ బి హెచ్ వి రమాదేవి కార్యవర్గం బాలచందర్ ను ఉత్తమ విజేతగా ప్రకటిస్తూ ప్రశంసాపత్రం మెమొంటో అందించినట్లు ఆయన విలేఖరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయనను యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ కరస్పాండెంట్ డా. కె రామచంద్రరాజు ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

## స్కూల్ బస్ లు నిర్లక్ష్యంగా నడిపితే కఠిన చర్యలు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు



గొల్లప్రోలు ఏప్రిల్ 8 మనం న్యూస్. పాఠశాలలకు విద్యార్థులను తీసుకువెళ్లే వాహనాలను డ్రైవర్లు నిర్లక్ష్యంగా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పిఠాపురం సిఐ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని స్కూల్ బస్సు డ్రైవర్లతో సి ఐ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ మాట్లాడుతూ విద్యార్థులను వాహనాలలో తీసుకువెళ్లే సమయంలో సురక్షితమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో గొల్లప్రోలు ఎస్సై ఎన్ రామకృష్ణ పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాముల ఆలయ భూములు తిరిగి ఇవ్వాలి

### అన్యాక్రాంతమైన భూమిపై అధికారులు చర్యలు తీసుకోవాలి



యు.కొత్తపల్లి ఏప్రిల్ 8(మనం న్యూస్) గోర్స గ్రామంలో ఉన్న పురాతన సీత రామ ఆలయం భూమి ఆక్రమణకు గురయ్యాయని వెంటనే ఆలయ భూమిని తిరిగి ఇచ్చేవరకు ఉద్యమం ఆగదని గ్రామస్తులు ధర్నా చేపట్టారు మంగళవారం గోర్స సచివాలయ కార్యాలయం వద్ద హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా నిర్వహించారు సీతారామ ఆలయ భూమిని కౌలి నిమిత్తం కొంతమంది వ్యక్తులు తీసుకొని అన్యాక్రాతంగా భూమిని దోచేశారని ఈ విషయంపై కొన్నేళ్లగా ఫిర్యాదులు చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వారు తెలిపారు 19.2 ఎకరాల భూమిని వెంటనే ఆలయానికి తిరిగి ఇవ్వాలని కోరారు సీతారాముల ఆలయానికి నిధులు లేక ధూప నైవేద్యాల కూడా ఉండటం లేదని పేర్కొన్నారు. సంబంధిత ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లే వరకు ధర్నా విరమించబోమని గోర్స కార్యదర్శిని నిలదీశారు. కొంతమంది అధికారులకు దేవాలయ భూమీని దోచేసినవారు ముడుపులు ఇచ్చారని ఆరోపించారు . సుమారు 25 సంవత్సరాల పైబడి సీతారాముల ఆలయ భూమిని కాపాడాలని మొరపెట్టుకున్న ఫలితం లేదని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి ఆలయ భూమిని తిరిగి ఇచ్చే విధంగా చూడాలని ధర్నా నిర్వహించారు. ఒక సందర్భంలో కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ కు గ్రామస్తులకు వాగ్వాదం చోటుచేసుకుంది

## వైభవంగా శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి రథోత్సవం



పాలకొల్లు, ఏప్రిల్ 8, మనం ప్రతినిధి:స్థానిక పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవం సందర్భంగా మంగళవారం రథోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. స్వామి వారి రథాన్ని పురవీధుల్లో మేల తాళాలతో, భార్యాభజంత్రీలు, బాణాసంచా కాల్పులతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బందితోపాటు, పట్టణ ప్రజలంతా పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులు తాళలేక కుమార్తెతో సహా ఆత్మహత్యాయత్నం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8, మనం న్యూస్అత్తింటి వారి వేధింపులు తాళలేక కొటికలపూడి గ్రామానికి చెందిన వివాహిత కుమార్తెతో సహా ఆత్మహత్యాయత్నం నకు పాల్పడింది. ఇబ్రహీంపట్నం మూలపాడు గ్రామానికి చెందిన కాకి నాగభూషణం కుమార్తె అనితను కొటికలపూడి గ్రామానికి చెందిన కేతవరపు సునీల్ కు ఇచ్చి ఐదు సంవత్సరములు క్రితం వివాహం చేశారు. సునీల్ వేరే మహిళతో అక్రమ సంబంధం ఏర్పరచుకొని సునీల్ తల్లి లక్ష్మి ఆడపడుచు సౌజన్య ఆడపడుచు భర్త సాంబశివరావు అను వారితో కలిసి అనితను వేధింపులకు గురి చేస్తున్న క్రమంలో విషయమును తన మేనమామ దృష్టికి తీసుకువెళ్లి మందలించాలని వివాహిత కోరగా గత కొంతకాలంగా సునీల్ వేరే చోట ఉంటున్నాడు. కొటికలపూడిలో శ్రీరామనవని ఉత్సవాలలో పాల్గొనడానికి గ్రామానికి వచ్చిన సునీల్ మరియు అనిత కుటుంబాలు పెద్ద మనుషుల దగ్గర పంచాయితీ పెట్టారు. గత రాత్రి ఇరువురికి సర్ది చెప్పిన పెద్ద మనుషులు అనితను భర్త సునీల్ ఇంటి వద్ద వదిలిపెట్టి రాగా రాత్రి మొత్తం ఇంట్లోకి రానివ్వకుండా దూషణలు చేస్తూ పలు ఇబ్బందులు పెట్టడంతో. మనస్థాపానికి గురైన వివాహిత అనిత తన నాలుగేళ్ల కుమార్తె వర్షి తో కలిసి ఇబ్రహీంపట్నంలోని వేడి నీళ్ల కాలువలో దూకి ఆత్మహత్య చేసుకో పోయింది. అటుగా వస్తున్న స్థానిక విలేకరులు చూసి వెంటనే స్థానిక స్టేషన్ సీఐ చంద్రశేఖర్ కు సమాచారం ఇచ్చి స్టేషన్లో అప్పగించారు. వివాహిత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని స్టేషన్ అధికారులు తెలిపారు. అయితే జల్సాలకు అలవాటు పడిన సునీల్ గత కొంతకాలంగా హిస్టారీతిగా వ్యవహరిస్తున్నారని కూడా స్థానికులు తెలుపుతున్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నారు.

## అన్నా క్యాంటీన్ అన్నప్రసాద వితరణలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట ఏప్రిల్ 8 మనం న్యూస్పట్టణంలోని అన్నా క్యాంటీన్లో అన్న వితరణ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొని అన్నప్రసాదాన్ని స్వయంగా వడ్డించారుజగ్గయ్యపేట పట్టణం డిపో సెంటర్ నందు గల లేటు యద్దనపూడి విశ్వేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా వారి కుమారుడు యద్దనపూడి రాకేష్ వితరణతో జగ్గయ్యపేట పట్టణ అన్న క్యాంటీన్ నందు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ అన్న ప్రసాదన్న కార్యక్రమాన్ని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైనేని రాధాకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు. బి

# సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా వ్యూహాత్మక ప్రణాళిక

- అంతర్జాతీయ సహకార సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- భాగస్వామ్య పక్షాలు సమన్వయంతో కృషిచేయాలి-
- డీసీడీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ ఏప్రిల్ 8 మనం ప్రతినిధి ఐక్యరాజ్య సమితి 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరం గా గుర్తించిన నేపథ్యంలో వ్యూహాత్మక ప్రణాళిక ప్రకారం సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఏడాదంతా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం 4వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డీసీడీసీ) సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి అనే ఇతివృత్తంతో ఈ ఏడాదిని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించడం జరిగిందని.. సహకార, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, పశుసంవర్ధక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. సుస్థిర అభివృద్ధి, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సామాజిక-ఆర్థిక అసమానతలను రూపుమాపడం తదితర లక్ష్యాల సాధనలో సహకార రంగం పోషిస్తున్న పాత్ర, సహకార ఉద్యమం ప్రాధాన్యత, సహకార సంఘాల ప్రయోజనాలు తదితరాలను తెలియజెప్పేలా సదస్సులు, ఎగ్జిబిషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు, ఆరోగ్య శిబిరాలు, కార్యశాలలు నిర్వహించాలన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతులకు పరపతితో పాటు వివిధ అవసరాలను తీర్చడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) పోషిస్తున్న పాత్రపై హైస్కూల్ స్థాయిలో వ్యాస రచన పోటీలు నిర్వహించాలన్నారు. డీసీఎంఎస్ పాత్రపై జిల్లాస్థాయిలో వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రతి రంగంలోనూ 15 శాతం నిలకడైన వృద్ధి సాధనలో సహకార సంఘాలు, సహకార సంస్థల పాత్రపై పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అత్యంత పారదర్శకంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కాగిత రహిత సేవలు అందించే లక్ష్యంతో పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ జరుగుతోందని.. జిల్లాలోని 131 పీఏసీఎస్‌లలో 99 పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ ఇప్పటికే పూర్తయినందున.. మిగిలిన వాటిని రెండు మూడు రోజుల్లో కంప్యూటరీకరించి, వాటిద్వారా కూడా ఆన్‌లైన్ సేవలు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా 1,30,558 మంది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యుల్లో 79.87 శాతం మేర ఈ-కేవైసీ పూర్తయిందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా నడుస్తున్న నాలుగు పెట్రోల్ బంక్‌లు, అయిదు పీఎం భారతీయ జన ఔషధి కేంద్రాల కార్యకలాపాల్లో పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. వీటి అభివృద్ధికి కలెక్టర్ లక్ష్మీశ మార్గనిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి, డీసీడీసీ సభ్య కన్వీనర్ డా. ఎస్.శ్రీనివాసరెడ్డి, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, పౌర సరఫరాల మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, కేడీసీసీబీ లిమిటెడ్ జీఎం రంగబాబు, మిల్క్ యూనియన్ ఏజీఎం సీహెచ్ అన్వేష్, ఎఫ్‌సీఐ ప్రతినిధి రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల ఆకస్మిక తనిఖీ





విజయవాడ ఏప్రిల్ 8 మనం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి , ఏప్రిల్ 8వ తేదీన విజయవాడ రూరల్ మండలంలోని గూడవల్లి గ్రామంలో ఉన్న కేకేఆర్ గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు శ్రీ చైతన్య కాలేజీలను మరియు పలు హాస్టల్స్ స్కూల్స్ ని ఆకస్మిక తనిఖీ చేశా .

### కేకేఆర్ గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సందర్శన వివరాలు

సభ్యురాలు ముందుగా స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారితో సమావేశమై, పాఠశాలలో నిర్వహించబడుతున్న విద్యా కార్యక్రమాల గురించి వివరంగా తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించి, చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098, బాలల హక్కులు, వేదనపాలైన పిల్లల కోసం అందుబాటులో ఉన్న సహాయక వనరులు వంటి అంశాలపై అవగాహన కల్పించేలా ఉండాలని సూచించారు.

ఆమె పాఠశాల వసతులను పరిశీలించినప్పుడు ఇచ్చిన ముఖ్య సూచనలు:

టాయిలెట్లు ప్రతిరోజూ శుభ్రపరచాలి.
తాగునీటి వసతి పరిశుభ్రంగా ఉండాలి.
కిచెన్‌లో అన్ని పాత్రలకు గుర్తింపు లేబుల్స్ ఉండాలి మరియు పరిసరాలు శుభ్రంగా ఉండాలి.
ప్రతి తరగతి గదిలో చైల్డ్ హెల్ప్లైన్ నెంబర్ (1098) కనిపించేలా ఏర్పాటు చేయాలి.
కంప్లైంట్ బాక్స్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలి.
డైనింగ్ హాల్ రోజూ శుభ్రంగా ఉంచాలి, దీనికి సంబంధించి క్లీనింగ్ రిజిస్టర్ నిర్వహించాలి.
పేరెంట్-టీచర్ కమిటీ సమావేశాలు ప్రతినెల నిర్వహించాలి.
పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులపై తల్లిదండ్రులు మరియు టీచర్లు సమన్వయంతో పరిశీలన జరపాలి.

### శ్రీ చైతన్య కాలేజీలో సందర్శన వివరాలు

అనంతరం సభ్యురాలు శ్రీ చైతన్య కాలేజీని సందర్శించి, అక్కడి వసతులపై సమగ్ర పరిశీలన జరిపారు. కిచెన్ శుభ్రతను పరిశీలించి, ఆహార పదార్థాల నిల్వ మరియు తయారీ విధానాలపై దృష్టి సారించారు. క్లాస్‌రూములు పరిశీలించి విద్యార్థులకు అందుతున్న వాతావరణం, పాఠశాల నిర్వహణ ద్వారా విద్యా సంస్థల్లో పిల్లల హక్కులు, రక్షణ, శుభ్రత, మరియు మౌలిక వసతుల పరిశీలించడం జరిగిందిఈ సందర్భంగా సభ్యురాలు సిబ్బందికి విద్యార్థుల శారీరక, మానసిక భద్రత పట్ల మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ రవి భార్గవ , సీడీపీఓ మంగమ్మ ఎన్టీఆర్ జిల్లా డి సి పి ఓ ఎం. రాజేశ్వరరావు ఎల్సిపిఓ కె. కిరణ్ కుమార్ గారు, రాజేష్ గారు, వీఆర్వో లు వెంకట్, ఏసుబాబు గారు, స్వర్ణ గారు తదితరులు పాల్గొన్నారు.